




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

చలి.. పులి...



- వణికిస్తున్న శీతల గాలులు
- జిల్లాలో 15 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఫ్లూ, జ్వరాలతో ప్రజలు సతమతం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా ప్రజలను చలి వణికిస్తోంది. రోజంతా శీతల గాలులు వీస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. చలి, శీతల గాలులతో ప్రజలు ఫ్లూ, జ్వరాలతో సతమతం అవుతున్నారు. చలికాలంలో జాగ్రత్తలు తప్పవని వైద్యులు సూచిస్తున్నారు...

జిల్లా మొన్నటి వరకు ఆలస్యం అయ్యిందనుకున్న శీతాకాలం ఎట్టకేలకు వచ్చేసింది. వచ్చీరాగానే శీతల గాలులు వీస్తున్నాయి. సాయంత్రం కూడా కాకముందే వాతావరణం చల్లగా మారిపోతోంది. రాత్రి గడిచేకొద్దీ మరింత చల్లగా మారి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమయంలో బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. వెచ్చదనం కోసం తపించిపోతున్నారు. జిల్లాలో చలిపులి భయపెడుతోంది. మొన్నటి వరకు కార్తీకమాసం ప్రారంభమైనా ఇంకా చలి ప్రారంభం కాలేదని అందరూ అనుకున్నారు. ప్రస్తుతం చలితో పాటు శీతల గాలులు వీస్తున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, నంద్యాల, ఆత్మకూరు, బనగానపల్లె ఇలా అన్ని చోట్లా శీతలగాలులు వీస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. బుధవారం తెల్లవారుజామున కర్నూలు నగరంలో అత్యల్పంగా 15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆత్మకూరు, కోడుమూరు, ఎమ్మిగనూరులో 15 డిగ్రీలు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వ్యవసాయభూములుండే గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో చలి కారణంగా ప్రజలు జలుబు, దగ్గు, బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది శ్వాసనాళాలు మూసుకుపోయి ఉపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అదే సమయంలో ఒక రకమైన ఇన్ఫ్లుయెంజా వైరస్ కూడా ఈ సీజన్లో వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

ఆసుపత్రులకు పెరిగిన రోగులు

చలి తీవ్రత పెరగడంతో అసుపత్రులకు రోగులకు సంఖ్య పెరుగుతోంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఊపిరితిత్తుల విభాగానికి గతంలో ప్రతి బుధ, శని వారాల్లో ఓపీ ఉండేది. ప్రస్తుతం ప్రతి రోజూ 50 మందికి పైగా రోగులు వస్తుండగా, గత కొన్ని రోజుల నుంచి రోగుల సంఖ్య రోజూ 80 దాటుతోంది. అలాగే ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లలో జనరల్ ఫిజీషియన్లు, కార్డియాలజిస్టులు, పల్మనాలజిస్టుల వద్ద కూడా రోగుల సంఖ్య 30 శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక రోగులూ జాగ్రత్త

శీతాకాలంలో శీతల గాలులు విస్తున్న వేళ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు బాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధుమేహం, బీపీ, చైరాబర్, ఆస్తమా, సిఓపిడితో బాధపడేవారు దగ్గు, జలుబు, ఆయాస వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను కలిసి వారి పరిస్థితిని వివరించి చికిత్స తీసుకోవాలని అంటున్నారు. వీరు చలి కాలంలో ఉదయం వేళ మంచుకురుసే సమయంలో వాకింగ్, జాగింగ్‌కు వెళ్లకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

బుధవారం అత్యల్పంగా ఇలా..

నగరం	డిగ్రీలు
కర్నూలు	15
నంద్యాల	16
ఆత్మకూరు	16
కోడుమూరు	17
ఎమ్మిగనూరు	15
ఆదోని	16
ఆలూరు	17
పత్తికొండ	18
పాణ్యం	16
ఆళ్లగడ్డ	16
డోన్	17
బనగానపల్లె	17
నందికొట్కూరు	15
మంత్రాలయం	16

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమం

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - దేవనకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హంద్రీనీవా కింద ఉన్న ప్రతి ఎకరాకూ సాగు నీరు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీలపై ఉద్యమించాలని తెలిపారు. మంగళవారం సంక్రాంతి సందర్భంగా మండలంలోని పి.కోటకొండ గ్రామంలో రైతుసంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'ఐక్యత కోసం ఆటలు-యువత మైత్రికి బాటలు' అనే నినాదంతో కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి సంజన అధ్యక్షత వహించారు. ముగ్గులు, కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడారు. కోటకొండలో మినీ ఇండియా కనిపిస్తోందని, కుల మతాలకతీతంగా అందరూ ఐక్యంగా ప్రతేడాది సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని, చదువే గౌరవాన్ని అందిస్తుందని చెప్పారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ... దేశంలో పేదరికం, నిరుద్యోగం, డ్రగ్స్ ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందరమూ ఐక్యంగా ఉండి మతోన్మాదాన్ని, నిరుద్యోగాన్ని, డ్రగ్స్ మాఫియాను అరికడదామని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం యువతకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కోసం డివైఎఫ్ఐ పోరాటం చేస్తోందని, అందులో యువత భాగస్వామ్యం కావాలని తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమర్, డివైఎఫ్ఐ కోటకొండ నాయకులు మాబాషా, మిన్నెల్లా, అనిల్ పాల్గొన్నారు.

పరిస్థితులకు అనుగుణంగా పోరాటం

- సంక్రాంతి పోటీల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి



మాట్లాడుతున్న రామకృష్ణ. పక్కన గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలమధ్య ఐక్యతను దెబ్బతీసే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లూరు మండలం బోల్లవరం గ్రామంలో ముగ్గుల పోటీలను సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గౌస్ దేశాయ్, జి.రామకష్ణ హాజరయ్యారు. సిపిఎం మండల కార్యదర్శి ఎ.కష్ణ అధ్యక్షత వహించిన సభలో ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ సుకన్య, గిరిజ ఉషారాణి, పార్వతమ్మ గెలుపొందారు. వారికి అతిథులు బహుమతులు అందజేశారు. అథితులు మాట్లాడుతూ గతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హరిదాసులు, చెక్కభజన, గంగిరెద్దు లాట, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేన్నారు. కాలక్రమంలో అవి కనిపించడం లేదని, సంక్రాంతి పండుగకు పంటలు పండి రైతు ఇంటినిండా ధాన్యం ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు కూడా తగ్గాయన్నారు. ఏడాదికేడాది అతివృష్టి, అనావృష్టి తో రైతులు, కూలీలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వ్యవసాయం అంటేనే భారమైపోయిన పరిస్థితి ఉందని, ప్రభుత్వ పాలకుల,విధానాల వల్ల వ్యవసాయం చేయలేని, పరిస్థితి దాపురించిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టు బాటు ధర లేక రైతులు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వ్యవసాయానికి ప్రభుత్వం నుండి సహకారం అందడం లేదన్నారు. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్న పాలక పాలకపార్టీలు రైతు, ప్రజా వ్యతిరేక విధానాలనుప్రజలు ఐక్యంగా ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపు నిచ్చారు. కేంద్రలో బిజెపి ప్రభుత్వం వచ్చి మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ ప్రమాదకర రాజకీయాలను నడుపుతోందన్నారను. హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు నింపి కాలువలు ఏర్పాటు చేయాలని, చెన్న రాయిని తిప్ప రిజర్వాయర్ కు రెగ్యులర్ గా నీళ్లు నింపి పంట కాలువలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం శాఖ కార్యదర్శి మహేష్, నాయకులు సుదర్శనం, శేఖరు రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ వెంకటస్వామి, రైతు కూలీ సంఘం నాయకులు బి.వెంకటస్వామి మహిళలు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సంక్రాంతి

- శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నిర్మల

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ఇందిరా గాంధీ నగర్‌లో 43 సంవత్సరాల నుండి కుల మతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుపుకోవాలని అనుకోవడం అభినందనీయమని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి నిర్మల అన్నారు. డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాటల పోటీలు, డ్యాన్స్ పోటీలు, ముగ్గుల పోటీలు డివైఎఫ్ఐ జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.నిర్మల, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, మాజీ కార్పొరేటర్ టి.రాముడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ... వందలాదిమంది ఈ పోటీలలో పాల్గొని చాలా ఉత్సాహంగా సంతోషంగా కలిసిమెలిసి సంక్రాత్రి సంబరాలు చేసుకోవడం ఒక మంచి సాంప్రదాయమని అన్నారు. అందరము సంతోషంగా ఉండాలి అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు అనేక అంశాలను ముందుకు తీసుకు వస్తుందని అందరూ జాగ్రత్తగా ఉండి మతసామరస్యాన్ని పాటించాలని సూచించారు. భారీగా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం, కరెంటు బిల్లుల చార్జీలు పెరగడం వల్ల పేదలు, మధ్య తరగతి వర్గాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదలను కట్టబెట్టి పేద, మధ్యతరగతి వర్గాలపై భారీగా భారాలు వేయడమే అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటల పోటీలకు సహకరించిన దాతలకు, నిర్వాహకులను అభినందించారు. బహుమతులను రాయల్ డెంటల్ క్లినిక్ డాక్టర్ సాయిఫంకజ్, మేఘన స్కూల్ కరస్పాండెంట్ జీవనజ్యోతి, పొదుపు సంఘం నాయకులు కిరణ్మయి, అడ్వకేట్స్ ఏ.శ్రీనివాసులు, యు.విజయ్ కుమార్, కెవిపిఎస్ నగర కార్యదర్శి యం.భాస్కర్, నాయకులు యస్.రోశయ్య ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి.నోమేశ్వరి, లోకేష్, డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విక్రమ్, నాయకులు ఇబ్రహీం, ఐద్వా నాయకులు ఎం కుమారి, సావిత్రి, శిరీష, ఝాన్సీ, జమున, డివైఎఫ్ఐ నాయకులు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నిర్మల



బహుమతులు అందజేస్తున్న నిర్మల



బహుమతులు అందజేస్తున్న నాయకులు



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న అతిథులు

మండల స్థాయి క్రికెట్ విజేత యశ్వంత్ 11 జట్టు

ప్రజాశక్తి-వెల్దుర్తి

సంక్రాంతి పండుగ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి స్మారకార్థం సూపర్-8 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 11న ప్రారంభమై, బుధవారం ముగిసింది. పట్టణానికి చెందిన యశ్వంత్ ఎలెవెన్ జట్టు విన్నర్‌గా నిలిచింది. రన్నర్ జట్టుగా ఐజి నగర్ కింగ్స్ నిలిచింది. ఐజి నగర్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా యశ్వంత్ ఎలెవెన్ జట్టు నిర్ణీత ఓవర్లలో 100 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఐజి నగర్ 50 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో విన్నర్ గా నిలిచిన యశ్వంత్ జట్టు రూ.10,116 నగదు బహుమతి గెలుచుకుంది. రన్నర్స్ జట్టు రూ.5.116 గెలిచింది. మ్యాన్‌ఆఫ్ సిరీస్‌రాహుల్, బెస్ట్ బౌలర్ గా రాకేశ్ నిలిచాడు. మొదటి బహుమతి వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్, రెండవ బహుమతి రామల్లకోట రామకృష్ణ ఆచారి, మూడవ బహుమతి హెడ్ కానిస్టేబుల్ రాముడు చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

పండుగ పూట విషాదం

కారు ఢీకొని బాలుడు మతి

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి సమీపంలోని 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయ గిరి (10) అనే బాలుడు దుర్మరణం చెందాడు. వెల్దుర్తి ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు... పట్టణానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు, కళ్యాణిల కుమారుడు గిరిరోడ్డు దాటుతుండగా కర్నూలు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక సాయం అందించిన తోటి మిత్రులు

ప్రజాశక్తి-పత్తికొండ

అనారోగ్యంతో మంచం పట్టిన తోటి మిత్రుని కుటుంబానికి మేమున్నామంటూ భరోసా కల్పించారు స్నేహితులు. పత్తికొండ మండలం గ్రామానికి చెందిన డీలర్ లక్ష్మన్న ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో చౌక దుకాణం డీలర్‌గా ఉంటూ జీవనం సాగిస్తున్న లక్ష్మన్న కుటుంబం ఒక్కసారిగా దుఃఖ సాగరంలో మునిగిపోయింది. గత రెండు నెలలుగా ఇంటి పెద్ద మంచం పట్టడంతో కుటుంబ సభ్యులు ఎంతో మానసికంగాను, ఆర్థికంగాను ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. మిత్రుడి కుటుంబానికి వచ్చిన ఆపద గురించి తెలుసుకున్న లక్ష్మన్నతోపాటు 1988-89లో 10వ తరగతి స్నేహితులు మానవతా హృదయంతో స్పందించారు.సంక్రాంతి రోజున హోసూర్‌కు చేరుకుని లక్ష్మన్నను పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన మిత్రులందరికీ లక్ష్మన్న కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బాలసాయి జన్మదిన వేడుకలు

- -ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం చేస్తాం
- -కుట్టు మిషన్లు ,తోపుడు బండ్లు పంపిణీ
- -మెగా ఉచిత వైద్య శిబిరం
- -ప్రజాప్రతినిధులు, విదేశీ ప్రతినిధులు హాజరు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



పేదలకు కట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీ బస్తిపాటినాగరాజు, మాజీ ఎంపి టిజివి

బాలసాయి ట్రస్టు శ్రీ బలసాయి బాబా జన్మదిన వేడుకలు మంగళవారం కర్నూలు శ్రీనిలయంలో బలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కర్నూలు జిల్లా ఎంపి బస్తిపాటి నాగరాజు, రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.వెంకటేష్, జర్మనీ బలసాయి సంస్థ అధ్యక్షుడు వోల్ఫ్ గ్యాంగ్‌బాక్, క్రిస్టీన్‌గ్లాస్, అధ్యక్షురాలు, బాలసాయి సంస్థ జర్మనీక్రిస్టీన్‌షాపర్, బాలసాయి సంస్థ అధ్యక్షురాలు ఆస్ట్రియా, మాజీ ఎమ్మెల్యే మదనగోపాల్, విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, జపాన్ నుండి విదేశీయులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బ్రాహ్మణులు, పాస్టర్, మొల్లసాహెబ్‌లతో సర్వమతాల పూజలు నిర్వహించారు. ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలులో పుట్టి దేశ విదేశాల్లో కర్నూలు ఖ్యాతి పెంచిన గొప్ప వ్యక్తి బలసాయి అన్నారు. కర్నూలు నగర ప్రజలకు తాగు నీటి అవస రాన్ని తీర్చారన్నారు. యువతకు ఆడు కోవడానికి 20 ఎకరాల స్థలాన్ని ఉచితంగా అందించారన్నారు. ఆ స్థలాన్ని స్టేడియంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇప్పటికిపేద విద్యార్థులకు ఉచిత విద్యను కార్పొరేట్‌స్థాయిలో అందిస్తున్నారని కొనియాడారు. టిజి వెంకటేష్ మాట్లాడుతూ బలసాయి ఎక్కువగా చదువుకోకున్న చాలా భాషలను అనర్గళంగా మాట్లాడే వారన్నారు. ప్రతి ఒక్కరికి సహకారాన్ని అందిం చారని, ఆయన మన మధ్య లేకున్నా ట్రస్ట్ రూపంలో నేటికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం గొప్ప విషయం అన్నారు. బాలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు మాట్లాడుతూ 1990లో ట్రస్ట్ ప్రారంభించామని, బాబాకు ఇష్టమైన కార్యక్రమం పేదప్రజలకు సేవ చేయడం మాత్రమే అన్నారు. 37 సంవత్సరాలుగా బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.100 మంది పేదలకు కుట్టు యంత్రాలు, 20 మందికి తోపుడు బండ్లు, ట్రై-సైకిళ్లు అందించామన్నారు. మెడికల్ సీటుకు విరాళం అందించిన రజిత - ద్వితీయ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతోందని, ఒంగోలుకు కుట్టు యంత్రాలు , 4-చక్రాల బండ్లు,,పెట్స్ వాక్ ఆర్గనైజేషన్‌కు ప్రతి నెల విరాళం, కళాకారులకు ప్రతి నెల విరాళాలు, నిజామాబాద్ యానాం పల్లిలో వృద్ధాశ్రమం నిర్వహణ, అక్కడే 'బాలసాయి కమ్యూనిటీ హాల్' పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించామన్నారు. కర్నూలు లో ఉచిత స్కూల్ ను నడపడం, విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫాంల ప్రతిపాదన, ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం రూ.2,00,000 విరాళం అందిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో వివిధ సంస్థల కోసం ప్రతి నెలా దీనజన సేవ , జర్మనీలోని బాలసాయి ఆర్గనైజేషన్‌లో ప్రతి 3 నెలలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, డాక్టర్ జయ ప్రకాష్ ప్రతి నెలా వివిధ ప్రాంతాలు, గ్రామాల్లో ఉచిత కంటి-శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మునగలపాడులో ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో బలసాయి ట్రస్ట్ ద్వారా ఈ సామాజిక సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. సంక్రాంతి రోజు మహాక్రమ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్కా, ఓమ్ని ,అమ్మ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను సత్కరించారు. కార్యక్రమంలో విదేశీయులు, ట్రస్ట్ సభ్యులు ఉషాశ్రీ, ఇందిరా, వివిధ దేశాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి పాటలు నిర్వహించారు.

ఉరుసుకు ముస్తాబైన మునిస్వామి దర్గా

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం నల్లగుండ్ల గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో జనవరి 18 నుండి 20 వరకు హజరత్ సయ్యద్‌మునీర్ బాషా మునిస్వామి ఉరుసును అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మునిస్వామి దర్గాకు కొత్త రంగులు వేయించి ముస్తాబు చేశారు. తాగునీటి ట్యాంక్ దగ్గర నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారానికి సరికొత్త రంగులు వేయించి ముస్తాబు చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ మునిస్వామి ఉరుసు ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు హాజరవుతారని గ్రామ పెద్దలు తెలిపారు. ఎమ్మెల్యే కెయి శ్యామ్‌బాబు ముఖ ద్వారాన్ని 19న ప్రారంభిస్తారని తెలిపారు. మునిస్వామి మూడవ ఉరుసు సందర్భంగా రాష్ట్రస్థాయి కమిటీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీతారాముల చెక్కభజన మాస్టర్ ప్యాపిలి మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 18 నుండి 20 వరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.







బహుమతులు ఇస్తున్న డిఇఒ శామ్యూల్‌పాల్, యుటిఎఫ్ నేత సురేష్‌కుమార్

విద్యతోనే సమాజాభివృద్ధి

- -డిఇఒ శామ్యూల్ పాల్
- -సంక్రాంతి ఆటలపోటీల విజేతలకు బహుమతుప్రదానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్ పాల్ అన్నారు. జొహరాపురం లోని భవిత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం , సిఐటియు ,కెవిపిఎస్, ఐద్వా, పిఎస్ఎన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఇఒ ఎస్ శామ్యూల్ పాల్, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నగర నాయకులు ఎం రాజశేఖర్, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, జెవివి జిల్లా అధ్యక్షుడు బిడి సుధీర్‌రాజు, భవిత స్కూల్ కరస్పాండెంట్ నరేంద్రలు పాల్గొన్నారు. డిఇఒ మాట్లాడుతూ సుందరయ్య జీవితంలో కులం మతం పేద ధనిక అన్న భేదాలు ఉండకూడని తన పేరును సైతం మార్చుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ దేశంలో పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన తొలి ఎంపి సుందరయ్య అని తెలిపారు. సుందరయ్యస్ఫూర్తి కేంద్రంలో కులమత బేధాలు లేకుండా సర్వమతాల పండుగ సంక్రాంతి అన్నట్టు మహిళలలో చైతన్యం నింపుతూ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు కరాటే శిక్షణ ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థుల ప్రదర్శన వీక్షించి విద్యార్థులతో మాట్లాడుతూ కేవలం శరీరాన్ని మాత్రమే దృఢంగా చేసుకోవడంతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలన్నారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమాన్ని వన్‌టౌన్ సీఐ రామనాయుడు, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం జిల్లా కన్వీనర్ డి.గౌస్‌దేశాయ్ ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. కరాటే స్కూల్ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో యూనివర్సల్ కరాటే శిక్షణ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు, మాస్టర్ సుధాకర్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి మహమూద్, సిఐటియు నగర నాయకులు రంగస్వామి, నాగరాజు, కెవిపిఎస్ నగర నాయకులు రమణ, ఐద్వానాయకులు కమ్రుణ్ బి, తదితరులు పాల్గొన్నారు.



సంప్రదాయాలను మరువకూడదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చిప్పగిరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

గ్రామీణ ప్రాంతాల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను, ఆపటి క్రీడా పోటీలను మరువకూడదని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తెలిపారు. బుధవారం చిప్పగిరి భోగేశ్వర దేవాలయంలో సంక్రాంతి పండగ సందర్భంగా గత రెండు రోజులుగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, గోనె సంచులతో ఎగురుట, కర్రీలాట, తాడుతో ఎగురుటలాంటి ఆటల పోటీలను దగ్గరుండి పర్యవేక్షించారు. పోటీల్లో నెగ్గిన మహిళలకు, బాలురకు ఆకర్షణీయమైన బహుమతులను విరుపాక్షి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండగ అంటేనే పొలంలో ఉన్న ధాన్యమంతా ఇంటికి చేరుతుందని, ఆ సంతోషాలతోనే ఈ సంక్రాంతి పండగ సంబరాలు చేసుకుంటున్నామని తెలిపారు. యువ నాయకులు చంద్రశేఖర్, శ్రీరాములు, వెంకటేష్, తిమ్మప్ప, లోకనాథ్, మహానంది, నాగరాజు, ఆంజనేయ పాల్గొన్నారు.

చదువు, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి : సర్పంచి

ప్రజాశక్తి - ఆస్పరి



బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచి రాధమ్మ

యువత చదువు, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచి మూలింటి రాధమ్మ సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఆస్పరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆస్పరి యూత్ సేవా సమితి సభ్యులు రామకృష్ణ, మహేష్, అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొనగా బల్లేకల్లు, నాగనాథనహల్లి జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. చివరకు బల్లేకల్లు జట్టు విజయం సాధించింది. బల్లేకల్లు జటుకు మొదటి బహుమతి రూ.20,116 సర్పంచి రాధమ్మ, కెడిసిసి జిల్లా బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర చేతులమీదుగా అందజేశారు. రెండో బహుమతి నాగనాథనహల్లి జట్లుకు రూ.10,116 ఆస్పరి సేవా సమితి యూత్ రామకృష్ణ, అరవింద్, మహేష్, హేమంత్, నరసప్ప, నరసింహులు చేతుల మీదుగా అందించారు. మూడో బహుమతి కైరుప్పల జట్టుకు రూ.5,116 మేకల రంగనాథ్ అందజేశారు. మొదటి, రెండు జట్లకు షీల్డ్ బహుమతి జనసేన మండల కన్వీనర్ అరవింద్ అందజేశారు. సేవా సమితి యూత్ రవి, విజయ్, వీరేష్, అక్బర్, రాజు, మల్లికార్జున, హరి, బాలముని, సంజన్న పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పెద్దకడబూరు



బహుమతులు అందజేస్తున్న నాయకులు

మండలంలోని నౌలేకల్ గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల నాయకులు రాజేంద్ర, ఉరుకుంద మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే కాకుండా, గ్రామీణ పండగలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడతామని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు అందజేశారు. డివైఎఫ్ఐ నాయకులు నరసింహులు, నారాయణ, గోవిందు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకను వినిపించేదే ప్రజాశక్తి

- రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్.గిరియాచార్యులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రజల తరపున గొంతుకను వినిపించేదే ప్రజాశక్తి దినపత్రిక అని రాష్ట్రపతి ప్రతిభా అవార్డు గ్రహీత, పండితకేసరి మహా మహోపాధ్యాయ బిరుదాంకితులు రాజా ఎస్.గిరియాచార్యులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలు, కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజాభిమానం చూరగొందని తెలిపారు. ఇలాంటి పత్రికను ఆదరించాలని కోరారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సంక్రాంతి ఐక్యతకు నిదర్శనం

- ఎఎస్ఐ శ్రీనివాసులు, వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

దేశంలోని పండగలు ప్రజల ఐక్యతకు, సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని, ఆటపాటలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్నిస్తాయని ఎఎస్ఐ పి.శ్రీనివాసులు, వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ తెలిపారు. మంగళవారం దేవనకొండలోని 7, 8, 10వ వార్డుల్లోని ప్రజలకు సిఐటియు, డివైఎఫ్ఐ, వ్యకాస, ఐద్వా మండల కమిటీల ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు పాండు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షత వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస సీనియర్ నాయకులు యూసుఫ్ బాష, ఐద్వా నాయకులు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టే రైతుకు మేలు జరగాలని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండు, మూడో బహుమతులు ఆయా సంఘాల నాయకులు అందజేశారు. సిఐటియు నాయకులు నాగేష్, రంగన్న, వ్యకాస నాయకులు వెంకటేష్, ఆచారి, డివైఎఫ్ఐ నాయకులు మహేంద్ర, పెద్దయ్య, నాయుడు, ఐద్వా నాయకులు ఉమా, వార్డు పెద్దలు జాకీర్, రంగన్న, ఉరుకుంద, రామాంజనేయులు, ఐజాక్, మాదన్న, కొలుట్ల, మద్దిలేటి, భాస్కర్, రవి పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎఎస్ఐ, నాయకులు

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపు

- సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఆదోని

క్రీడల్లో పాల్గొనడం వల్ల స్నేహ సంబంధాలు పెంపొందుతాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని నైపుణ్యం ప్రదర్శించాలని సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు, డివైఎఫ్ఐ మాజీ నాయకులు లక్ష్మణ్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా పర్వతాపురం గ్రామంలో ఎంజె బాయ్స్, యువశక్తి విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటాపోటీగా సాగిన పోటీల్లో ఎంజె బాయ్స్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గెలిచిన వారికి రామాంజనేయులు, లక్ష్మణ్, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశులు చేతులమీదుగా బహుమతి అందజేశారు. నాయకులు మున్ని, రమేష్, మంజు, హరి పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు

శేషగిరికే మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఇవ్వాలి

- టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య

ప్రజాశక్తి - హొళగుంద

ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవిని చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలని టిడిపి మండల కన్వీనర్ తుంబళం తిప్పయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శేషగిరి 1999వ సంవత్సరంలో క్రియాశీల సభ్యునిగా చేరి పార్టీకి విశేష సేవలందిస్తూ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారని తెలిపారు. గత 26 ఏళ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయం కోసం ప్రణాళికలను రచించి పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడ్డారన్నారు. శేషగిరి గతంలో ఎంఆర్‌పిఎస్ తాలూకా అధ్యక్షునిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర దళిత నాయకులుగా సేవలందించారని తెలిపారు. ఆలూరు మార్కెట్ యార్డులో మండలానికి సముచిత స్థానం లభించలేదని, ఈసారి మండలాన్ని గుర్తిస్తూ శేషగిరికే ఛైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. కుడ్లూరు ఈరప్ప, టిడిపి సీనియర్ నాయకులు తోక వెంకటేష్, టిడిపి యువ నాయకులు గిరి, ఖాదర్ బాషా, దిడ్డి సిద్ధప్ప, వలీబాష, ఐటిడిపి హనుమంతు, టిఎన్ఎస్ఎఫ్ మల్లి, జమ్మయ్య, బంగారప్ప, గాదిలింగ పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరుని మహా రథోత్సవం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో శ్రీనీలకంఠతేశ్వేర స్వామి జాతర వైభవంగా సాగింది. 'హరహర మహాదేవా.. శంభో శంకర' అంటూ శివ నామస్మరణతో తేరు బజారు మారోమగింది. బుధవారం స్థానిక తేరు బజారులో నీలకంఠస్వర స్వామి మహా రథోత్సవం వైభవంగా సాగింది. తేరు డబ్బా నుంచి టోపయ్య స్వామి గుడి రోడ్డు వరకు రథోత్సవాన్ని లాగారు. తిరిగి తేరు డబ్బా ముందు రథోత్సవాన్ని నిలిపారు. లక్షలాది మంది భక్తులు తరలివచ్చి రథోత్సవాన్ని వీక్షించారు. ఎన్నడూ లేని విధంగా భక్తులు తరలి వచ్చారు. వేద పండితులు హోమం నిర్వహించారు. నీలకంఠేశ్వర స్వామి దేవాలయం నుంచి తేరు బజారులోని రథోత్సవం వరకు పూర్ణ కుంభంతో వచ్చారు. ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, ఎంపి నాగరాజు, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక, బుట్టా నీలకంఠప్ప, ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, ఎర్రకోట పవన్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి, టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, వైసిపి నాయకులు వై.రుద్ర గౌడ్, టిడిపి నాయకులు డాక్టర్ మాచాని సోమనాథ్, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, కమిషనర్ గంగిరెడ్డి, తహశీల్దార్ శేషఫణి పాల్గొన్నారు.



రథోత్సవానికి హాజరైన ప్రతినిధులు

అధికారుల నిర్లక్ష్యం

- ప్రభుత్వం మారినా.. నీటి సరఫరా ట్యాంకర్లకు అదే పేరు..!

ప్రజాశక్తి - నందవరం

ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచింది. నందవరం గ్రామంలో సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటికీ వైసిపి పాలన ఉందన్న భ్రమలోనే ఉన్నారని టిడిపి నాయకులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైఎస్ఆర్ జల ప్రవంతి పథకాన్ని ఎన్‌టిఆర్ జల ప్రవంతి పథకంగా ప్రభుత్వం మార్చింది. నందవరంలో సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటర్ ప్లాంట్ దగ్గర, నందవరం, వివిధ గ్రామాలకు శుద్ధజలాన్ని తరలించే వాటర్ ట్యాంకర్లకు పేర్లను మార్చకపోవడం టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పిస్తోందని సమాచారం. ఎన్‌టిఆర్ జల ప్రవంతి కాంట్రాక్టర్‌గా వేరే గ్రామానికి చెందిన టిడిపి నాయకుని నియమించారు. ఆ నాయకుని కాంట్రాక్టర్‌గా నియమించడం పట్ల కొంతమంది నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. ఆ నాయకుడు తప్ప ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరూ వైసిపి వారే ఉన్నారని టిడిపి కార్యకర్తలు మండిపడుతున్నారు.



నీటి ట్యాంకరు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి

ఫోటో : బహుమతులు అందజేస్తున్న భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని 52 బసాపురం గ్రామంలో రాంపురం శ్రీరామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతగా నిలిచిన ఎస్‌బి లైన్స్ జట్టుకు రూ.15 వేలు, రన్నర్‌గా నిలిచిన భీమా-11 జట్టుకు రూ.10 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని, ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు. ఆర్గనైజర్లు నాగరాజు, హేమంత్, భీమా, ఉరుకుంద, వినోద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT ADONI
S.O.P. 15/2024

Between:
Chandana Deshmukh. ...Petitioner

Versus

The superintendent of posts, Kurnool. ...Respondent

To

GENERAL NOTICE TO PUBLIC

The general public are hereby informed that the petitioner has filed petition claiming the amount lying in the account of her husband late Honnalli Sujayendra at post office, Mantralayam. If any-body is having any claim or objection may file their claim or objection on 23/01/2025 at 10.30 AM before the court. Otherwise, the petition will be heard and decided on merits.

By order of the court

M. JAGADEESWARA GOUD,
ADVOCATE, YEMMIGANUR
Mobile: 7013547388/9440346080

రమణీయం.. రామలింగేశ్వరుని మహా రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం రమణీయంగా సాగింది. బుధవారం రామలింగేశ్వరస్వామి ఆరాధన సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి నేత వై.ప్రదీప్ రెడ్డి నేతృత్వంలో జాతర వైభవంగా సాగింది. తెల్లవారుజామున రామలింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఉత్సవమూర్తికి గ్రామోత్సవం నిర్వహించారు. ధర్మకర్తల ఇంటి వరకు వైభవంగా ఉత్సవమూర్తిని ఉరేగించారు. అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకిలో ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయం నుంచి 100 మీటర్ల మేర రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. కర్ణాటక, తెలుగు రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో రాంపురం క్షేత్రం రద్దీగా మారింది. జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డికి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, వై.ప్రదీప్ రెడ్డికి శాలువా, పూలమాలలు, గజ మాలలు వేసి సన్మానించారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, వై.మనోజ్ రెడ్డి, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి హాజరయ్యారు.



రథోత్సవంలో పాల్గొన్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1560/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...వాదులు

- వర్సెస్ -

సిద్దవటం జయతీర్థ మరియు ఇతరులు. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్లు

3).కె.గోపాల్ తండ్రి కె.పుల్లయ్య,
ఇంటి.నెం.51-1బి-డి9, రాజీవ్ నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాదుల ఆస్తిపై డిక్లరేషన్ కోరుతూ మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 3 ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 12-2-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule:
Vacant House plot bearing plot No.48A in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist. A.P. is bounded with **BOUNDARIES**:
Measuring. :
East - West : 60 feets.
North - South: 20 Feets
Bounded on :
East : Plot No.55B
West : 40 Feet Road.
North : Plot No.47B
South : Plot No.48B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :12-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

లింగంపల్లిలో క్రికెట్, కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - హొళగుంద

సంక్రాంతి సందర్భంగా మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించామని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. మంగళవారం సాయంత్రం కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ ఆటల పోటీల వల్ల యువతలో మానసిక స్థైర్యం పెరిగి ఉల్లాసంగా, ఆరోగ్యంగా తయారవుతారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మధ్యకాలంలో ఆటలు పోటీలు కరువైపోయాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి సర్పంచి కె.విరుపాక్షి రెడ్డి, హనుమంతు రెడ్డి, ఎంపిటిసి బసవరాజు, గ్రామ పెద్దలు గొల్ల ఈరన్న, రైతు సంఘం నాయకులు ఎస్.రంగన్న, వి.రామాంజనేయులు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

మాచనూరులో ముగ్గుల పోటీ

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని మాచనూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం రైతుసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి త్రివేణి, రెండో బహుమతి అనిషా, మూడో బహుమతి లలితకు అందజేశారు. రైతుసంఘం జిల్లా నాయకులు హనుమంతు, మండల కార్యదర్శి ధనంజయ్య ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి కె.కృష్ణ, ఆలూరు నాయకులు విఠల్, మాచనూరు వీరాంజి, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

'మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలి'

ప్రజాశక్తి - ఆలూరు

మహిళలు ఎప్పుడూ పనుల్లో నిమగ్నం కావడమే కాకుండా మానసిక ఉల్లాసంతో దృఢంగా ఉండాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు షేకున్ బీ, మండల కార్యదర్శి రత్నమ్మ తెలిపారు. మంగళవారం, బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో గౌసియాబీ అధ్యక్షతన సిద్ధేశ్వర కాలనీ (సిపిఎం కాలనీ), కోయనగర్, గాంధీనగర్‌లో మహిళలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్, పరుగు పందేలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఐద్వా నాయకులు అంజినమ్మ, రంగమ్మ, రాధమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

- మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మునిస్వామి

ప్రజాశక్తి - ఆదోని

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు ఇలాంటి టోర్నమెంట్లను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మునిస్వామి తెలిపారు. ఆదోని మున్సిపల్ మైదానంలో ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్‌ను బుధవారం బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతేడాది టోర్నమెంట్ నిర్వహిస్తూ క్రీడాకారులకు తగిన గుర్తింపు వచ్చేలా క్రికెట్ అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. మున్సిపల్ మైదానంలో ఉత్సాహభరితంగా క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోందని తెలిపారు. ఆర్గనైజర్ ముజీబ్ అహ్మద్ మాట్లాడుతూ... ఈనెల 19 వరకు ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల 46 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అంతకుముందు బ్యాటింగ్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారునికి ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి చేతుల మీదుగా షీల్డ్ ప్రదానం చేశారు.

అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని కైరుప్పల, చిరుమాన్ దొడ్డి గ్రామాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, రామాంజినేయులు ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బీరువా, స్మార్ట్ టివి, టేబుల్ ఫ్యాన్, మిక్సీ, గోడ గడియారం, ప్లేట్లు వంటి బహుమతులు అందజేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు రవి, ఈరన్న, ఐద్వా నాయకులు మహేశ్వరి, రాధమ్మ, గ్రామ పెద్దలు వీరభద్రి, వీరేష్, వెంకటేష్, ఉరుకుంద, గ్రామ కార్యదర్శులు రవి, పెద్ద వీరభద్రి, సీనియర్ నాయకులు రంగన్న, నరసింహులు, వెంకటేష్, రాము, కాశన్న, శివ, డివైఎఫ్ఐ నాయకులు నాగార్జున, వెంకటేష్ పాల్గొన్నారు.



మాజీ ఎంపిటిసి హనుమంతప్ప మృతి

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని మరకట్టు మాజీ ఎంపిటిసి హనుమంతప్ప బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బి.విరుపాక్షి గ్రామానికి వెళ్లి హనుమంతప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మరకట్టు మాజీ సర్పంచి ఎల్లప్ప, వైసిపి మండల కో కన్వీనర్ వీరేష్, పెద్దహోతూరు ఎంపిటిసి దేవరాజు, ఓబులేసు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- ప్రిన్సిపల్ పద్మావతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ ఇ.పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. ఆరో తరగతిలో 80 సీట్లు ఉండగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 6,035 మంది విద్యార్థులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఈనెల 18న (శనివారం) ఉదయం 11.30 నుంచి 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 22 (కర్నూలు జిల్లా -13, నంద్యాల-9) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిజిస్టర్డ్ చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీని పాస్ వర్డ్‌గా ఉపయోగించుకొని అడ్మిట్ కార్డులను పొందవచ్చని చెప్పారు. వెబ్‌సైట్: https://cbseitms.rcil.gov.in/nvs/AdminCard/AdminCard నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్ మరిచిపోతే బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ హెల్ప్‌లైన్ నెంబర్ల సహకారంతో ఆ నెంబర్ తెలుసుకొని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.621/2022 ఇన్ ఓ.యస్.నెం.1560/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...అర్జీదారులు

-వర్సెస్-

సిద్దవటం జయతీర్థ మరియు ఇతరులు. ...రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3).కె.గోపాల్ తండ్రి కె.పుల్లయ్య,
ఇంటి.నెం.51-1బి-డి9, రాజీవ్ నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 12-2-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.

Schedule:
Vacant House plot bearing plot No.48A in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with **boundaries** :
Measuring.:
East - West : 60 feets.
North - South : 20 Feets
Bounded on :
East : Plot No.55B
West : 40 Feet Road.
North : Plot No.47B
South : Plot No.48B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 12-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.398/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...వాదులు

-వర్సెస్-

పి.శ్రీనివాస్. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పి.శ్రీనివాస్ తండ్రి పి.నాగభూషణం,
ఇంటి.నెం.51/1026,
యఫ్6, ఇల్లూరు నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాది ఆస్తిపై డిక్లరేషన్ కోరుతూ మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-2-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule:
Vacant House plot bearing plot No.63B in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with **boundaries**:
Measuring.:
East - West : 60 feets.
North - South : 20 Feets
Bounded on :
East : 33 Feet Road
West : Plot No.60A.
North : Plot No.64A &
South : Plot No.63A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 07-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.220/2022 ఇన్ ఓ.యస్.నెం.398/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...వాదులు

-వర్సెస్-

పి.శ్రీనివాస్. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసులు

పి.శ్రీనివాస్ తండ్రి పి.నాగభూషణం,
ఇంటి.నెం.51/1026, యఫ్6,
ఇల్లూరు నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-2-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.

Schedule:
Vacant House plot bearing plot No.63B in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with **boundaries**:
Measuring.:
East - West : 60 feets.
North - South : 20 Feets
Bounded on :
East : 33 Feet Road
West : Plot No.60A.
North : Plot No.64A &
South : Plot No.63A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :07-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.221/2022 ఇన్ ఓ.యస్.నెం.398/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...వాదులు

-వర్సెస్-

పి.శ్రీనివాస్. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసులు

పి.శ్రీనివాస్ తండ్రి పి.నాగభూషణం,
ఇంటి.నెం.51/1026, యఫ్6,
ఇల్లూరు నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-2-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.63B in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring.:
East - West : 60 feets.
North - South : 20 Feets
Bounded on :
East : 33 Feet Road
West : Plot No.60A.
North : Plot No.64A &
South : Plot No.63A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 07-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.222/2022 ఇన్ ఓ.యస్.నెం.398/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...వాదులు

-వర్సెస్-

పి.శ్రీనివాస్. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసులు

పి.శ్రీనివాస్ తండ్రి పి.నాగభూషణం,
ఇంటి.నెం.51/1026, యఫ్6,
ఇల్లూరు నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్తిపై అడ్వకేటు కమీషనర్‌ను నియమించమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-2-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule:
Vacant House plot bearing plot No.63B in survey No.138 admeasuring 133.33 Sq Yards, or 1200 Sq Feets, Plotted under L.P.No.431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with **boundaries** :
Measuring.:
East - West : 60 feets.
North - South : 20 Feets
Bounded on :
East : 33 Feet Road
West : Plot No.60A.
North : Plot No.64A &
South : Plot No.63A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 07-2-2025

యం.డి.వి.జోగయ్య,శర్మ,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.